
@netifocusnews @focustv
https://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: ఎం. తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | ఆదివారం, 04 ఫిబ్రవరి 2024 | పేజీలు - 4

# బీజేపీ అగ్రనేత అద్వానీకి భారతరత్న



స్వయంగా ఫోన్ చేసి తెలిపిన ప్రధాని మోదీ

- అద్వానీ దేశసేవలను స్మరించిన ప్రధాని
- దేశ రాజకీయాల్లో అరుదైన ముద్ర వేసిన నేత
- అయోధ్య రథయాత్రతో రాజకీయాలను మలుపుతిప్పిన సారథి

2లో

రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న తో సత్కరించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. వాజ్‌పేయి తరవాత భారతరత్న అందుకున్న నేతగా అద్వానీ గౌరవం దక్కించుకున్నారు. – నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ



# కాంగ్రెస్ రాగానే.. కరెంట్ పోతుంది

- గత పదేళ్లలో కరెంట్ పోయిన దాఖలాలు లేదు
- గ్రామీణ ఓటర్లు మోసపోయి కాంగ్రెస్‌కు ఓటేశారు
- హైదరాబాద్ ప్రజలు అభివృద్ధి చూసి ఆదరించారు
- కూకట్‌పల్లి సమీక్షల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,ఫిబ్రవరి3:** హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధి చూసి గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అయితే మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. గ్రామీణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మారని కేటీఆర్ ఆరోపించారు. పదేళ్లలో కరెంట్ పోలేదని.. కానీ ఇప్పుడు కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతుందన్నారు. శనివారం కూకట్‌పల్లిలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. డిసెంబర్9న రైతులను లోన్లు తెచ్చుకోవాలని అన్నారని.. ఇప్పటి దాకా రుణమాఫీ చేయలేదని అన్నారు. డిసెంబర్ 9, జనవరి 9 పోయింది ఫిబ్రవరి 9 వచ్చింది ఇంకా రుణమాఫీ కాలేదంటూ ఎద్దేవా చేశారు. 500 రూపాయల బోనస్ రైతులకు ఇస్తామన్నారు ఇవ్వలేదన్నారు. 70 ఏళ్ల వ్యక్తి కేసీఆర్‌ను నోటికొచ్చినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. సీఎం స్థాయి మరిచి కేసీఆర్‌ను తిడుతున్నారని మండిపడ్డారు. మార్చి 17 తర్వాత రేవంత్ రెడ్డికి గట్టి సమాధానం మిగతా2లో

# బీఆర్ఎస్‌కు మాజీ ఎమ్మెల్యే రాజయ్య రాజీనామా



- పార్టీలో అవమానాలు భరించలేకే వీడుతున్నట్లు వెల్లడి
- త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్, జనగామ, ఫిబ్రవరి 3:** బీఆర్ఎస్‌కు మరో షాక్ తగిలింది. స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య భారాసను వీడుతున్నట్లు ప్రకటించారు. బిఆర్ఎస్‌కు మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య రాజీనామా చేశారు. కొంతకాలంగా పార్టీలో అవమానాలను భరిస్తున్నానని, ఇక తట్టుకోలేక బటయకు రావాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌లో చేరతారనే ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ ఎన్నికల వేళ ఇది చర్చనీయాంశంగా మారింది. మిగతా2లో

# ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

## అభినందించిన మంత్రులు జూపల్లి, పొంగులేటి



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని కార్యాలయంలో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు.

– నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్



వివరాలు 2లో

## మరింత పటిష్టంగా

# భారత నావికా దళం

### ఐఎన్ఎస్ సంధాయక్ జాతికి అంకితం

### లాంఛనంగా ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్



**నేటి ఫోకస్ న్యూస్, విశాఖపట్నం,ఫిబ్రవరి3:** భారత నావికాదళం రోజురోజుకూ మరింత పటిష్టంగా మారుతుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిందూ మహాసముద్రం, ఇండియన్ పసిఫిక్ ప్రాంతంలో ఏదైనా సంభవిస్తే, మొదటగా స్పందించేది మన ఇండియన్ నేవీ అని వెల్లడించారు. విశాఖపట్నంలో పర్యటిస్తున్న సందర్భంగా ఐఎన్ఎస్ సంధాయక్ ను రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితమిచ్చారు. నావల్ డాక్‌యార్డ్‌లో రాజ్‌నాథ్ సింగ్ ఐఎన్ఎస్ సంధాయక్‌ను శనివారం ప్రారంభించారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఇండియన్ నేవీ సామర్థ్యాన్ని, వాటి ప్రతిభను, ధైర్య సాహసాలను మిగతా2లో

## బీఆర్ఎస్‌కు మాజీ ఎమ్మెల్యే రాజయ్య రాజీనామా

(మొదటిపేజీ తరువాయి..)

ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను పార్టీలో అసంతృప్తిగా ఉన్న మాట వాస్తవమేనని చెప్పారు. ప్రస్తుతానికి ఏ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు.'భారాసలో మానసిక క్షోభకు గురయ్యా. పార్టీలో నాకు సరైన గుర్తింపు లభించడం లేదు. పార్టీ అధినాయకత్వాన్ని కలిసే అవకాశమే దక్కడం లేదు. కార్యకర్తల నుంచి ఒత్తిడి ఉంది. వారితో చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటా. పార్టీ విధివిధానాలు నచ్చట్లేదు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామనడం సరికాదు. నేను 15 ఏళ్లు కాంగ్రెస్‌లోనే ఉన్నాను. కాంగ్రెస్‌లో ఉండి తెలంగాణ కోసం పోరాడా. పరిచయాలు ఉన్నంత మాత్రాన పార్టీ మారతాననడం సమంజసం కాదు' అని ఆయన అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 'ఇంతకాలం బీఆర్ఎస్ పార్టీకి వీరవిధేయుడిగా ఉన్నాను. నాకు చేసిన అవమానం మానసిక వేదనను, భరించలేని బాధను కలిగించింది. ప్రస్తుత పార్టీ విధివిధానాలు నచ్చడం లేదు. అందుకే రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నాను. అతి త్వరలో కేసీఆర్‌కు నా రాజానామా లేఖ పంపిస్తా. నాకు టికెట్ ఇవ్వకపోవడం కారణంగా మాదిగ సామాజికవర్గ అస్తిత్వం మీద దెబ్బపడింది. నా సామాజిక వర్గానికి క్షమాపణలు చెబుతున్నా. ఆరు నెలలుగా ఎంతో మానసిక క్షోభకు గురవుతున్నాను. అధిష్టానం మాట్లాడుతుందని.. స్పందిస్తుందని ఎదురుచూశా. కానీ, ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఎలాంటి స్పందన లేదు. ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించినా... 2023 ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా అవమానం చేసినా... విధేయుడిగా ఉన్నానన్నారు. ముఖ్య నేతలు ప్రజలతీర్పు అంగీకరించకపోవడం కలిచి వేసిందని, క్షేత్ర స్థాయిలో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ కరువైందన్నారు. స్థానిక, రాష్ట్ర నాయకత్వం లోపంతో కార్యకర్తలు, నాయకులు కష్టాల పాలవుతున్నారని, ప్రజా సమస్యలు కేసీఆర్ దృష్టికి తీసుకుపోయే పరిస్థితి ఈరోజుకీ లేదన్నారు. మాదిగ అస్థిత్వంపై దెబ్బ కొట్టేలా బీఆర్ఎస్ పార్టీ కుట్రలు చేస్తోందని తాటికొండ రాజయ్య ఆరోపించారు.ఇక ముమ్మందు బీఆర్ఎస్‌కు మరింత గడ్డుకాలం తప్పదు. ఏ పార్టీలో చేరబోయేది త్వరలో ప్రకటిస్తా. నా అనుచరులు, సామాజిక వర్గ నేతలతో మరోసారి మట్లాడాలి' అని రాజయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ నెల 10వ తేదీన కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమైనట్లు సమాచారం. కాగా తాటికొండ రాజయ్య బీఆర్ఎస్ నుంచి స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ టికెట్ దక్కకపోవడంతో అప్పటి నుంచి ఆయన అసంతృప్తిగా ఉన్నారు. తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రిగా రాజయ్య పనిచేశారు. ఆయన రాజీనామాతో వరంగల్‌లో రాజకీయ సమీకరణాలు మారనున్నాయి.

## కాంగ్రెస్ రాగానే కరెంట్ పోతోంది

(మొదటిపేజీ తరువాయి..)

ఇస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని అంటున్నారన్నారు. పదేళ్లు మోడీ తమకు సహకరించకపోయినా తాము ఇచ్చిన హామీలు నెరవేర్చామని అన్నారు. 29 వేల లీటర్ల వరకు మంచినీటిని ఉచితంగా ఇచ్చిన ఘనత కేసీఆర్‌దని చెప్పుకొచ్చారు. ఇప్పుడు మంచి నీటికి చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. 'మన కోసం తెగించి కొట్లాడే ఎంపీలు ఉండాలని... దూ దూ బసవన్నలు కాదన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో అన్ని నియోజక వర్గాలను గెలుచుకున్నామన్నారు. ప్రజల తీర్పే శిరోధార్యమన్నారు. ఇప్పుడు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. రైతులు రైతుబంధు కోసం ఫోన్‌ల వైపు చూస్తున్నారన్నారు. ఫ్రీ బస్‌తో మహిళలు కొట్లాడుకుంటున్నారని.. పథకం మంచిదే.. కానీ బస్‌లను పెంచాలని సూచించారు. ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల తరుపున పోరాడడానికి బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ప్రజా పాలనలో అప్లై చేసుకున్న వారికి లబ్ధిచేకూరే వరకు పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. కూకట్ పల్లి స్థానంలో గెలిచి బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించిందన్నారు. చీకటి ఉంటేనే వెలుతురు తెలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చూస్తే కాంగ్రెస్ పార్టీ పాలన అర్థం అవుతుందన్నారు. చిన్న పిల్లలు కూడా కాంగ్రెస్ పార్టీ హామీలను గుర్తు చేయాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. హైదరాబాదీ ఓటర్లు తెలివిగా అభివృద్ధికి ఓటేశారని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ మధ్య తేడా కేవలం 1.8 శాతమేనని గుర్తు చేశారు హైదరాబాద్ నగరంలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 39 స్థానాలు వచ్చాయన్నారు. ప్రజలు మనకు ప్రతిపక్ష హోదా ఇచ్చారని, ఆ బాధ్యత నెరవేర్చాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మీద సీఎం రేవంత్ రెడ్డి నోరు పారేసుకుంటున్నాడని కేటీఆర్ ఆక్షేపించారు. తమకు నోరు ఉందని, వంద రోజుల వరకూ తామూ ఓపిక పడతామన్నారు. ఇప్పుడు హైదరాబాద్ గల్లీల్లోకి వాటర్ ట్యాంకర్లు వస్తున్నాయన్నారు.

## ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ బాధ్యతలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్,ఫిబ్రవరి3:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలోని కార్యాలయంలో ప్రార్థనల అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ సలహాదారుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన షబ్బీర్‌ను రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ కమిషన్ చైర్మన్ కఅష్ణ మోహన్ రావు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. షబ్బీర్‌ను కలిసిన వారిలో న్యూ ఢిల్లీలో ప్రభుత్వ సలహాదారు మల్లు రవి, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఉమర్ జలీల్, గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, పలువురు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## మరింత పటిష్టంగా భారత నావికా దళం

(మొదటిపేజీ తరువాయి..)

మెచ్చుకున్నారు. హిందూ మహాసముద్రం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో భారత నావికాదళం ఇప్పుడు మరింత పటిష్టంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కెప్టెన్ ఆర్.ఎం.థామస్ సంధాయక్ నౌకకు కమాండింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు.ప్రపంచ వాణిజ్యం గురించి చెప్పాలంటే.. హిందూ మహాసముద్రం ఎప్పటికీ ప్రధాన కేంద్రంగా, హాట్‌స్పాట్‌గా పరిగణిస్తారని పేర్కొన్నారు. హిందూ మహాసముద్రంలో గల్ఫ్ ఆఫ్ ఏడెన్, గల్ఫ్ ఆఫ్ గినియా మొదలైన చౌక్ పాయింట్లు ఉన్నాయి. వీటి ద్వారా పెద్ద మొత్తంలో అంతర్జాతీయ వ్యాపార లావాదేవిలు జరుగుతున్నాయి. అదే సమయంలో అక్కడ ప్రమాదాలు, బెదిరింపులు, దోపిడీలు జరిగే అవకాశం ఉందని.. కానీ వాటిని తిప్పికొట్టే సామర్థ్యం భారత నేవీకి ఉందన్నారు. భారత నావికాదళం ఇటీవల ఎన్నో రెస్క్యూ ఆపరేషన్‌లను విజయవంతంగా నిర్వహించిందన్నారు. సముద్ర దొంగల్ని, స్మగ్లింగ్‌కు పాల్పడే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని మరోసారి హెచ్చరించారు. ఈ విషయంపై భారత నేవీ ప్రతిజ్ఞ చేస్తోందన్నారు. ఇటీవల 80 మంది మత్స్యకారులను రక్షించామని ఐఎన్ఎస్ సంధాయక్ ను ప్రారంభించిన సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ గుర్తుచేశారు. వైజాగ్ నేవల్ డాక్‌యార్డులో జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్‌తో పాటు భారత నేవీ అధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్, తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ రాజేశ్ పెందార్క, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డ్రోగ్రాఫిక్ సర్వే జరిపేందుకు 'ఐఎన్ఎస్ సంధాయక్'ను రూపొందించారు. కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ ఆదేశాలు ఇవ్వడంతో కోల్‌కతాలోని గా÷-డ్గ÷న్‌రీచ్ షిప్ బిల్డింగ్ ఇంజినీర్స్ సంస్థ తాజాగా జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ సంధాయక్ ను నిర్మించింది. 2019లో ఐఎన్ఎస్ సంధాయక్ నిర్మాణం పనులు చేపట్టగా.. 2021 డిసెంబరు 5న జలప్రవేశం చేయించారు. క్రమంగా పూర్తి స్థాయిలో నిర్మాణం పనులు కొనసాగించి తక్కువ సమయానికే ప్రాజెక్టు కంప్లీట్ చేసింది బీఆర్ఎస్ఈ. ఐఎన్ఎస్ సంధాయక్ 3,800 టన్నుల సామర్థ్యం కలిగి ఉంది. దీని పొడవు 110 మీటర్ల పొడు కాగా.. దీనిపై హెలిపాడ్, సర్వే టెక్నికల్ ఈక్విప్‌మెంట్స్, రెండు డీజిల్ యంత్రాలు అమర్చారు.



# బీజేపీ అగ్రనేత అద్వానీకి భారతరత్న

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ,ఫిబ్రవరి3:** రాజకీయ కురువృద్ధుడు, భాజపా అగ్రనేత ఎల్.కె. అద్వాణీకి అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న'తో సత్కరించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోదీ శనివారం 'ఎక్స్ (ట్విటర్)' వేదికగా వెల్లడించారు. వాజ్‌పేయి తరవాత భారతరత్న అందుకున్న నేతగా అద్వానీ గౌరవం దక్కించుకున్నారు. దేశాభివృద్ధిలో అద్వాణీ పాత్ర కీలకమని కొనియాడారు.'అద్వాణీజీని భారతరత్న పురస్కారంతో గౌరవించనున్నాం. ఆయనతో ఫోన్‌లో మాట్లాడి శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ఈ తరానికి చెందిన గొప్ప రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం. క్షేత్రస్థాయి నుంచి జీవితాన్న ప్రారంభించి.. ఉప ప్రధానిగా దేశానికి సేవ చేశారు. పార్లమెంటర్‌లో ఆయన అనుభవం మనకు ఎన్నటికీ ఆదర్శప్రాయం. అద్వాణీజీ సుదీర్ఘ రాజకీయ జీవితం నుంచి మనం ఎన్నో నేర్చుకోవచ్చు. జాతి ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని పెంపొందించే దిశగా అసమాన కృషి చేశారు. ఆయనకు ఈ పురస్కారం దక్కడం సంతోషంగా ఉంది. ఆయనతో కలిసి మాట్లాడే అవకాశం రావడం, ఆయన నుంచి నేర్చుకోవడం నా అదృష్టంగా భావిస్తా' అని ప్రధాని రాసుకొచ్చారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. బీజేపీ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రదానం చేయనున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని ఎక్స్ వేదికగా ఆయన తెలిపారు. ' భారతరత్న గౌరవం అందుకోబోతున్న ఎల్‌కే అద్వానీతో నేను మాట్లాడి అభినందనలు తెలిపాను. మన కాలంలో అత్యంత గౌరవనీయులైన రాజనీతిజ్ఞులలో ఆయన ఒకరు. దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. అద్వానీ జీవితంలో క్షేత్రస్థాయిలో పని చేయడం మొదలుపెట్టి ఉప ప్రధానమంత్రిగా దేశానికి సేవ చేసే అత్యున్నత స్థాయికి ఎదిగారు. మన హోంమంత్రిగా కూడా సేవలు అందించారు. పార్లమెంట్‌లో ఆయన అడుగులు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయ మైనవి, గొప్ప దూరదృష్టితో నిండి ఉన్నాయి' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఎల్‌కే అద్వానీకి భారతరత్న అవార్డును ప్రదానం చేయడం తనకు చాలా భావోద్వేగభరితమైన క్షణమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఎల్‌కే అద్వానీతో ఉన్న రెండు ఫొటోలను ప్రధాని షేర్ చేశారు. అద్వానీ దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో పారదర్శకత, సమగ్రతతో సేవలు అందించారని కొనియాడారు. తిరుగులేని నిబద్ధత, రాజకీయ నైతికతలతో ఆదర్శప్రాయమైన ప్రమాణాలను నెలకొల్పారని ప్రధాని మోదీ ప్రశంసించారు. జాతీయ ఐక్యత, సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం ఆయన అసమానమైన కృషి చేశారని ప్రశంసల జల్లు కురిపించారు. ఆయనతో మాట్లాడి, ఆయ నుంచి పాఠాలు నేర్చుకోవడానికి తనకు లెక్కలేనన్ని అవకాశాలు లభించడం ఎల్లప్పుడు గొప్ప అదృష్టంగా భావిస్తానని మోదీ చెప్పారు. అద్వానీకి ముందు ఇటీవలే కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ప్రకటించారు. బిజెపి అగ్రనేత వాజ్‌పేయ్‌కి కూడా భారతరత్న ప్రకటించారు. ఇకపోతే ఎల్‌కే అద్వానీ బీజేపీకి అత్యధికకాలం అధ్యక్షుడిగా పనిచేసిన ఘనత వహించారు. 1980లో పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి అత్యధిక కాలం అధ్యక్షుడిగా కొనసాగారు. ఇక అటల్ బిహారీ వాజ్‌పేయి సారధ్యంలోని సంకీర్ణ ప్రభుత్వం తొలిసారి అధికారంలోకి వచ్చిన 90వ దశకంలో బీజేపీ ఎదుగుదల కోసం ఎల్‌కే అద్వానీ విశేష కృషి చేశారు. 2002-04 వరకు అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని మంత్రివర్గంలో ఉప



ప్రధానిగా దేశానికి సేవలు అందించారు. అద్వాణీ పూర్తి పేరు లాల్ కృష్ణ అద్వాణీ. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ లో జన్మించారు. అక్కడే సెయింట్ పాట్రిక్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. పాక్‌లోని హైదరాబాద్‌లో గల డీజీ నేషనల్ కాలేజీలో న్యాయవిద్యను పూర్తి చేశారు. 1941లో తన పద్నాలుగేళ్ల వయసులో ఆయన ఆరెస్సెస్‌లో చేరారు. 1947లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరాచీ విభాగం కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. దేశ విభజన తర్వాత భారత్‌కు వలస వచ్చిన అద్వాణీ.. రాజస్థాన్‌లో సంఘ్ ప్రచారక్‌గా పనిచేశారు. 1957లో దిల్లీకి వెళ్లి జన్‌సంఘ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. 1966లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ మధ్యంతర ఎన్నికల్లో విజయం సాధించారు. 1967లో దిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ అధ్యక్షుడిగా గెలిచారు. 1970-72లో భారతీయ జనసంఘ్ దిల్లీ విభాగం అధ్యక్షుడిగా వ్యవహరించారు. ఆర్గనైజర్ అనే పత్రికలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా పనిచేశారు. 1970లో దిల్లీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా తొలిసారి ఎన్నికయ్యారు. 1976లో గుజరాత్ నుంచి రెండోసారి రాజ్యసభకు వెళ్లారు. 1977-80లో జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారు. ఆ పార్టీ ప్రభుత్వంలో 1977-79 వరకు సమాచార, ప్రసార శాఖ మంత్రిగా పనిచేశారు. 1980లో జనతా పార్టీ ఓటమి పాలవడంతో రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించారు. 1980లో అద్వాణీ సహా కొంతమంది జన సంఘ్‌ను వీడారు. ఆ తర్వాత వాజ్‌పేయితో కలిసి 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీని స్థాపించారు. 1982లో మధ్యప్రదేశ్ నుంచి మూడోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 1996లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరించింది. వాజ్‌పేయి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కానీ, ఆ ప్రభుత్వం 13 రోజులకే కూలిపోయింది. ఆ తర్వాత 1998లో మిత్రపక్షాలతో కలిసి భాజపా మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. 1999లో జరిగిన ఎన్నికల్లో గాంధీనగర్ లోక్‌సభ స్థానం నుంచి అద్వాణీ గెలిచారు. 2004 ఎన్నికల్లో భాజపా ఓటమిపాలవ్వడంతో అద్వాణీ ప్రతిపక్ష నాయకుడిగా నియమితులయ్యారు. లోక్‌సభలో సుదీర్ఘకాలం పాటు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2009 ఎన్నికల్లో భాజపా ప్రధాని అభ్యర్థిగా పోటీచేశారు. కానీ, ఆ ఎన్నికల్లో కాషాయ దళం ఓడిపోయింది. 2014లో మరోసారి గాంధీ నగర్ నుంచి గెలుపొందిన అద్వాణీ.. 2019 నుంచి క్రియాశీల రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటున్నారు. అద్వానీకి భారతరత్న ప్రకటనతో బిజెపి శ్రేణుల్లో ఆనందోత్సాహం వెల్లివిరిసాయి.

# చీపురు పట్టిన సీతక్క..

### ● స్వచ్ఛ మేడారమే లక్ష్యంగా..

**నేటి ఫోకస్ న్యూస్, ములుగు:** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క మేడారంలో చీపురుపట్టారు. స్వచ్ఛ మేడారం కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికులతో కలిసి రోడ్లన్నీ శుభ్రంచేశారు.. జాతరకొచ్చే ప్రతి ఒక్కరు మన మేడారం పరిసరాలను శుభ్రంగా ఉంచాలని.. స్వచ్ఛ మేడారం గా రూపుదిద్ది.. వనదేవతలు కొలువైన మేడారం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. మంత్రి సీతక్క మేడారంలో పర్యటించారు. జాతర అభివృద్ధి పనులను పరిశీలించిన సీతక్క మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. మొదట కొండాయి గ్రామానికి చేరుకొని గోవిందరాజుల దేవాలయాన్ని, నాగులమ్మ దేవాలయాన్ని పరిశీలించారు.. వాటి అభివృద్ధి పై అధికారులకు సూచనలు చేశారు. ఆ తర్వాత కన్నెపల్లిలోని సారలమ్మ దేవాలయాన్ని పరిశీలించారు. మేడారం పూజారులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర శాఖల అధికారులతో కలిసి ఈ ప్రాంతమంతా పరిశీలించి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. జంపనవాగుతో పాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఆమె పరిశీలించారు. అనంతరం మేడారం గద్దెల ప్రాంతానికి చేరుకొని ముక్కలు చెల్లించుకున్నారు.. ఆ తర్వాత స్వచ్ఛ మేడారం కార్యక్రమంలో భాగంగా ఎవరు ఇక్కడ ప్లాస్టిక్ ఉపయోగించవద్దని భక్తులకు, అధికార యంత్రంగానికి, గ్రామస్తులకు పిలుపునిచ్చారు. జాతరలో ప్లాస్టిక్ వినియోగంకు వ్యతిరేకంగా విద్యార్థులు నిర్వహిస్తున్న ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం చీపురు పట్టిరోడ్లు ఊడ్చారు.. పారిశుద్ధ కార్మికులతో కలిసి రోడ్లన్నీ శు



భ్రం చేసి వారిలో ప్రోత్సాహం నింపారు. మేడారంకు వచ్చే భక్తులతో పాటు ఇక్కడ ఉన్న అధికారులు ప్రతి ఒక్కరు మేడారం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం తమ బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.. ప్లాస్టిక్ అమ్మినా.. వినియోగించినా కఠిన చర్యలు తప్పక హెచ్చరించారు.

## ఎమ్మెల్యేల కొనుగోళ్లపై ఆధారాలు ఇవ్వాలి

### ● ఆప్‌ను టార్గెట్ చేశారని ఆరోపిస్తున్న కేజ్రీవాల్

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ,ఫిబ్రవరి3:** ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ ఇంటికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు వెళ్లారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ కొనేందుకు ప్రయత్నిస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణల నేపథ్యంలో.. అందుకు ఆధారాలు ఇవ్వాలని సీఎంను పోలీసులు కోరనున్నారు. ఈ మేరకు స్వయంగా సీఎంకు నోటీసులు అందజేసేందుకు కేజ్రీవాల్ అధికారిక నివాసానికి శనివారం ఉదయం చేరుకున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురి చేస్తోందంటూ కేజ్రీవాల్ ఇటీవలే సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఏడుగురు ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు చెప్పున ఆఫర్ చేసిందంటూ సోషల్ మీడియా వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఆరోపణలపై బీజేపీ నేతలు జనవరి 30వ తేదీన ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేల ప్రలోభాల వ్యవహారంలో ఆధారాలు ఇవ్వాలని కోరుతూ కేజ్రీవాల్‌కు నోటీసులు ఇచ్చేందుకు ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసుల బృందం శుక్రవారం రాత్రి సీఎం నివాసానికి వెళ్లింది. సుమారు గంటపాటు వేచి చూసి.. చివరికి నోటీసులు ఇవ్వకుండానే పోలీసులు వెనుదిరిగారు. నోటీసులు తీసుకునేందుకు కేజ్రీవాల్ నిరాకరించారని పోలీసులు తెలిపారు. అయితే, నోటీసులు తీసుకునేందుకు ఆప్ అధినేత సిద్ధంగా ఉన్నా ఇవ్వకుండా వెళ్లిపోయారని సీఎం కార్యాలయ వర్గాలు తెలిపాయి. సీఎంతో పాటు మంత్రి అతిషి ఇంటికి కూడా పోలీసులు వెళ్లారు. మంత్రి అతిషి మాత్రం అందుబాటులో లేరని తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం మరోసారి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ బృందం సీఎం నివాసానికి వెళ్లింది. ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వాన్ని బెజిపి టార్గెట్ చేస్తోంది. ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో కేంద్ర ప్రభుత్వం ఆప్ మంత్రులైన సత్యేందర్ జైన్, మనీష్ సిసోడియాను అరెస్టు చేసి జైలులో ఉంచింది. ఇప్పుడు ఆ రాష్ట్ర సిఎంనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఇడి ద్వారా సమన్లు జారీ చేస్తోంది. మద్యం కుంభకోణం కేసులో పలుసార్లు కేజీవ్రాల్‌కి ఇడి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇడి విచారణకు హాజరయ్యేం దుకు కేజ్రీవాల్ నిరాకరిస్తున్నారు. ఇదిలా ఉంటే.. మరోవైపు శనివారం ఉదయం ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్‌కి చెందిన పోలీసుల బృందం కేజ్రీవాల్ ఇంటికెళ్లింది. ఇటీవల ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి కొనేందుకు ప్రయత్నిస్తుందని కేజ్రీవాల్ తీవ్రంగా విమర్శించారు. ఈ ఆరోపణలపై క్రైమ్ బ్రాంచ్ బృందాలు నోటీసులివ్వడానికి శుక్రవారం ఢిల్లీ సిఎం, ఆప్ మంత్రి అతిషి ఇళ్లకు కూడా వెళ్లాయి. అయితే కేజ్రీవాల్ ఇంటి అధికారులు ఈ నోటీసును స్వీకరించడానికి నిరాకరించారు. అతిషి మాత్రం క్రైమ్ బ్రాంచ్ బృందాలు ఇంటికి వెళ్లే సమయానికి ఆమె ఇంట్లో లేరని మీడియా పేర్కొంది. అయితే ఈ నోటీసును కేజీవ్రాల్‌కు వ్యక్తిగతంగా ఇచ్చేందుకు క్రైమ్ బ్రాంచ్ భావిస్తున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కాగా, కేజీవ్రాల్ ఆప్ ఎమ్మెల్యేలను బిజెపి కొనడానికి చూస్తోందని విమర్శించిన తర్వాత ఆయన వ్యాఖ్యలపై బిజెపి నేతలు తీవ్రంగా మండిపడ్డారు. 'కేజ్రీవాల్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కేజ్రీవాల్ అబద్ధం వెనుక ఉన్న నిజం ఇప్పుడు బట్టబయలు కానుది. అతను అబద్ధం చెప్పలేడు. విచారణ నుండి తప్పించుకోలేడు' అని ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. కేజీవ్రాల్ చేసిన ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని.. ఆయన నిరాధారమైన ఆరోపణలు చేశారని సచ్‌దేవా అన్నారు. ఆప్ నేతలు తీవ్రమైన ఆరోపణలు చేశారని ఢిల్లీకి చెందిన బిజెపి నేతలు ఆ రాష్ట్ర పోలీస్ కమిషనర్ సంజరు అరోరాకు ఫిర్యాదు కూడా చేశారు. బిజెపిలో చేరేందుకు..తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ఆప్‌కు చెందిన ఏడుగురి ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ.25 కోట్లు చొప్పున బిజెపి ఆఫర్ చేసిందని గతవారం కేజీవ్రాల్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎలక్షన్స్ సమయంలో బిజెపి 'ఆపరేషన్ లోటస్ 2.0' ప్రారంభించిందని ఆ రాష్ట్ర విద్యుత్‌శాఖామంత్రి ఆతిషి విమర్శించారు. గతేడాది కూడా ఆప్ ఎమ్మెల్యేలను ప్రలోభ పెట్టేందుకు బిజెపి యత్నించింది. కానీ ఆ ప్రయత్నాలు విఫలయ్యాయని అతిషి నొక్కి చెప్పారు.



## చీటింగ్ చేస్తే చర్యలు తప్పవు..

### ● యాడ్ సంస్థ నిర్వాహకుడి అరెస్టుపై టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్



**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:** గో రూరల్ ఇండియా సంస్థ నిర్వాహకుడు అరెస్టుపై తెలంగాణ ఆర్టీసీ కీలక ప్రకటన చేసింది. తమ బస్సుల్లో ప్రకటనల ఒప్పందం మేరకు చెల్లించాల్సిన రూ.21.73 కోట్లను మోసం చేసిన కేసులో 'గో రూరల్ ఇండియా' సంస్థ నిర్వాహకుడు వి.సునీల్ అరెస్ట్ కావాడాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) యాజమాన్యం స్వాగతిస్తోందని పేర్కొంది. ఒప్పందాలను ఉల్లంఘించి బకాయిలను ఎగవేసే సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. హైదరాబాద్, సికింద్రాబాద్ రీజియన్లలో తిరిగే మెట్రో ఎక్స్ ప్రెస్, మెట్రో డిలక్స్ బస్సుల్లో ప్రకటనల కోసం గో రూరల్ ఇండియా అనే యాడ్ ఏజెన్సీ 2015 సెప్టెంబర్ లో టీఎస్ఆర్టీసీతో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. ఆరు సంవత్సరాలకు గాను 2021 సెప్టెంబర్ వరకు అగ్రిమెంట్ చేసుకుంది. ఆ ఒప్పందం ప్రకారం సకాలంలో లైసెన్స్ ఫీజును ఆ సంస్థ చెల్లించలేదు. హైదరాబాద్ రీజియన్ లో రూ.10.75 కోట్లు, సికింద్రాబాద్ రీజియన్ లో రూ.10.98 కోట్లు బకాయిలున్నాయి. అయితే, టీఎస్ఆర్టీసీ ఎండీగా సజ్జనర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత పెండింగ్ బకాయిలపై సమీక్ష జరిపారు. సకాలంలో లైసెన్స్ ఫీజు చెల్లించని సంస్థలపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాల నేపథ్యంలో గో రూరల్ ఇండియా అనే యాడ్ ఏజెన్సీకి పలుమార్లు లీగల్ నోటీసులను సంస్థ జారీ చేసింది. ఆ నోటీసులకు స్పందించిన యాడ్ ఏజెన్సీ.. రూ.55 లక్షలకు ఇచ్చిన చెక్ లకు ఇచ్చింది. అవి చెల్లలేదు. ఈ మోసంపై అఫ్జల్ గంజ్, మారేడ్ పల్లి పోలీస్ స్టేషన్లలో వేర్వేరుగా టీఎస్ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ కేసు హైదరాబాద్ సెంట్రల్ క్రైం స్టేషన్ కు బదిలీ అయింది. విచారణ చేపట్టిన దర్యాప్తు అధికారులు 'గో రూరల్ ఇండియా' సంస్థ నిర్వాహకుడు వి.సునీల్ ను శుక్రవారం అరెస్ట్ చేశారు. ఉద్దేశపూర్వకంగా లైసెన్స్ ఫీజులను ఎగవేసే సంస్థలపై నిబంధనల మేరకు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం చర్యలు తీసుకుంటుంది. బకాయిలు చెల్లించకుండా మోసాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది.

# భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్



**మీర్‌పేట్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ వార్డు డివిజన్ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఓల్డ్ పాష్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ నూతన మరమ్మతుల కోసం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గత ప్రభుత్వ హయాంలో ఐదు లక్షలు మంజూరు చేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టేందుకు శనివారం కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ స్థానికులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాష్ కాలనీ వాసుల సౌలభ్యం కోసం నిధులు మంజూరు చేయించడం జరిగిందని పనులు వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో పాటు కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ మేరకు కాలనీలో మరమ్మతులకు గురైన భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ నిర్మాణ పనులకు స్థానిక శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్ కు పాష్ కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కర్మన్ ఘాట్ ధ్యాని ధ్యానాంజనేయ స్వామి ఆలయ డైరెక్టర్ మేకల యాదగిరి, స్థానిక నాయకులు మహమ్మద్ అలీ, నరసింహ, శ్రీకాంత్ సాగర్, మురళి ముదిరాజ్, బషీరాబి శాయిరా పర్వీన, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమి కేటాయించండి

- జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ ( శ్రీను జగత్ పల్లి):** వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, బాపనిపల్లి వెంకటేష్, జయసుధ మధు గౌడ్, లక్ష్మీ రవి యాదవ్, సుమిత్ర యాదగిరి, విభూతి నారాయణ, చీర్ల సత్యం సాగర్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, బొంబాయి మన్యంకొండ రవి సాగర్ ఈశ్వర్ గౌడ్ నరేష్ సాగర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే క్యాన్సర్‌కు శాశ్వత పరిష్కారం

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.రవికుమార్




**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీను జగత్ పల్లి):** అవగాహనతోనే క్యాన్సర్ కు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వనపర్తి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. రవి కుమార్ అన్నారు. శనివారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై వైద్యులతో కలిసి రోగులకు అవగాహన కల్పించారు. సమాజంలో పొగ త్రాగడం ధూమపానం గుట్కా ఆల్కహాల్ తీసుకోవడం వ్యాయామం చేయకపోవడం డ్రగ్స్ దీర్ఘకాలికంగా తీసుకోవడం తదితర కారణాల చేత క్యాన్సర్ రావడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామాల్లో సామాన్యులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం. శ్రీదేవి, డాక్టర్ రవిశంకర్ బంగారయ్య ప్రొఫెసర్ అరుణ్ జ్యోతి న్యాయవాదులు నరేంద్రబాబు శంకర్ త్రినాథ్ చిరంజీవి రేణుక ప్రవీణ్ కుమార్ సఖి కేంద్రం సభ్యురాలు కవిత, కోర్టు సిబ్బంది నాగరత్నమ్మ శేఖర్ ఖాజున్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులకు మోక్షం కల్పించండి

- షేక్ జహంగీర్, బిఆర్ఎస్ నేత



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీను జగత్ పల్లి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులకు మోక్షం కల్పించాలని బిఆర్ఎస్ నేత షేక్ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 80 వేల మంది పేదలు చెక్కుల కోసం ఎదురుచూస్తున్నారని వనపర్తి నియోజకవర్గంలో 2000 మందికి చెక్కులు మంజూరు కాగా అవి పెండింగ్లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 350 కోట్లు మంజూరు చేయాల్సి ఉండగా నేటి వరకు చిల్లిగవ్వ విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. గ్రామాలలో పేదలకు తినడానికి తిండి ఉండదని అలాంటి వారే ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తులు చేసుకొని నిస్సహాయులుగా మారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని కోరారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీను జగత్ పల్లి):** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే మేఘా రెడ్డితో పాటు నియోజకవర్గ నాయకులు శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ నా దత్తత నియోజకవర్గం వనపర్తికి ఒక వీరుడుని గెలిపించాలని హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మేఘారెడ్డి వెంట వెళ్లిన నాయకులను అభినందించారు. ఆ తర్వాత ఎమ్మెల్యే మెగా రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరించాలని కోరారు. అందుకు ఆయన స్పందిస్తూ ఎల్లవేళలా అభివృద్ధికి అండగా నిలుస్తానని మెగా రెడ్డికి వెన్నంటి ఉంటూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీసీ నేత రాచాల యుగంధర్ గౌడ్, ఖిల్లా గణపురం మండలానికి చెందిన క్యామ వెంకటయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నాగనపల్లిలో ఘనంగా వీడ్కోలు సభ



**ఫోకస్ న్యూస్ సంగారెడ్డి జిల్లా:** రాయికోడ్ మండలం గ్రామం చెర్ల నాగనపల్లి గ్రామంలో ఘనంగా వీడ్కోలు సభ జరిగింది సర్పంచ్ ల పదవి కాలం %ఝఅ% 31 తో ముగిసింది కావున ఈరోజు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ సెక్రటరీ మాట్లాడుతు గ్రామ అభవృద్ధి కి సహకరిచిన సర్పంచ్ మహిపాల్ రెడ్డి ఉప సర్పంచ్ హన్మంతు మరియూ గ్రామ కార్మికులుకు వార్డు మెంబెర్లకు పేరు పేరు న ధన్యవాదములు తెలిపారు అందరికి శాలువాలతో పూలమాలతో సన్మానంచరు ఈ కార్యక్రమం లో గ్రామ ప్రధానఉపాదాయలు యూసఫ్ గారు మాట్లాడుతు నీపొలియన్ కథ అద్భుతంగా ప్రసాగించడం జరిగింది ఒక ఊరికి ఒక రాజు ఉండేవాడు అదే ఊళ్ళో ఒక అందుడు ఉండేవాడు అయితే రాజు చివరి జీవితం సమయం లో ఒక మంత్రి మి జీవితం ఆనందం గా సాగింది అని అడిగారు అపుడు అరాజు ఏమి సంతోషం లేదు జీవితం లో అన్నారు ఎందుకు రాజు అలా అన్నారు అప్పుడు రాజు డబ్బు ఉంది అంతా ఉంది కానీ న జీవితం లో సంతోషం లేదు ఎందుకు అంతే రాజు కి సేవ చేసే వాళ్ళు ఉన్నారు ఆయనకు తీసుకోవడం తెలుసు కానీ ఇవ్వడం తెల్వదు మళ్ళీ మంత్రి అందుడు దగరికి వెళ్ళాడు నీవు సంతోషం గా ఉన్నావా అని అడిగారు అపుడు ఆ అంధుడు నాకు దేవుడు ఇచ్చిన జీవితం లో మంచిని తీసుకోని చాలా ఆనందం గా ఉన్నాను అని అన్నారు ఈ సమాజం లో మంచి చేసే సందర్భం గుర్తు తెచ్చుకొని మళ్ళీ కలిసి మెల్సి ఉండాలి అని ఈ తరం యువకులు లకు గాని రాజకీయ నాయకులకు కానీ చక్కటి విశ్లేషణ చేసారు అలాగే ఫీల్డ్ అసిటెంట్ నరసింలు మాట్లాడుతు( %ఎతీవస్త్రం%) ఉపాధి హామీ పథకం కింద హరితహారం లో రోడ్డు కి ఇరువైపులా చెట్లు నాటించం ఇంకా చెరువులో మట్టి పూడికటీత ప్రతి ఇంటికి పండ్లు చెట్లు పంపిణి చేసాం ఊళ్ళో ప్రతి ఇంటికి జాబ్ కార్డు లు కొత్తగా చేయించి వారికి పని కలిపించాం ఈ కార్యక్రమం లో సర్పంచ్ మహిపాల్ రెడ్డి కి గ్రామ సెకటరీ హరీష్ గౌడ్ శాలువాతో మరియు పూలమాలతో సన్మానం చేసారు అలాగే ఉప సర్పంచ్ కి వి. హన్మంతు మరియూ వార్డు మెంబెర్ లు బి. గోపాల్, దుగ్గుమమతరాజు, నిరటి నాగమ్మ, బాలమణిఏసురత్నం, లింగయ్య అందరికి పూలమాలతో మరియూ శాలువాలతో సన్మానంచిడం జరిగింది అలాగే గ్రామ పంచాయతీ కార్మికులు బి. నర్సింలు, రాములు, యాదయ్య, అశోక్ విలందరికి కూడా సన్మానం చేసారు అగన్వాడీ టీచర్ లక్ష్మి, ఆశవర్కర్ శాంతమ్మ, మరియూ %ఝుశీ% పురేందర్ కి, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు కి శాలువాతో, పూలమాలతో సన్మానం కార్యక్రమం చేయడం జరిగింది అలాగే గ్రామ స్కూల్ ప్రధానఉపాదాయులు యూసఫ్ గారు సర్పంచ్ బి. మహిపాల్ రెడ్డి కి ప్రతేకంగా శాలువాలతో అలాగే ఉపసర్పంచ్ హన్మంతుకి స్కూల్ చైర్మన్ బి. గోపాల్ కి సన్మాంచి బడి అభివృద్ధి కి సహకారం అధించినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామ తెరాస అధ్యక్షులు %ం%. మారుతీ గారికి ఎంపీటీసీ నవనీత విష్ణువర్ధన్ రెడ్డి గారికి గ్రామ సెకటరీ హరీష్ గౌడ్ గారికి పూలమాలతో శాలువాలతో సన్మానంచి అంతరం అందరు ఇంకా ముందు గ్రామ లో మంచి అభవృద్ధి పనులు చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బి. మహిపాల్ రెడ్డి ఉప సర్పంచ్ వి. హన్మంతు. గ్రామ కార్యదర్శు. హరీష్ గౌడ్ వార్డు మెంబర్లు. బి. గోపాల్. దుగ్గుమమత రాజు, నిరటి నాగమ్మ, బాలమణియేసు రత్నం, నింగయ్య మరియూ పంచాయతీ కార్మికులు నర్సింలు, రాములు, అశోక్ యాదయ్య ఎంపీటీసీ నవనీత విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ తెరాసఅధ్యక్షులు %ం%. మారుతీ %ఝుశీ% పురేందర్ ఆశ వర్కర్. శాంతమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, గ్రామ యువకులు నిరటి శ్రీకాంత్,%ఎ% లక్ష్మణ్, గ్రామ స్కూల్ టీచర్. యూసఫ్, శివకుమార్, రిపోర్టర్. పి. మధుకర్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు పాల్గొని వీడ్కోలు సభను విజవంతం చేసారు.

# పోలీస్,ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం




**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 03:** మండలంలోని పోలీస్,ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని ఆల్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద క్రికెట్,వాలీబాల్ క్రీడలు నిర్వహించనున్నట్లు సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ క్రీడలు వల్ల జర్నలిస్టులకు అధికారులకు మంచి పరిచయాలు ఏర్పడతాయని అన్నారు. అలాగే క్రీడలు శరీర ధారుఢ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి మాట్లాడుతు ఈ మండలంలో తొలిసారిగా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పెట్టడం చాలా సంతోషకరమైన అన్నారు. క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించి ఉల్లాసాన్ని ఉత్తేజనిస్తాయని అన్నారు. క్రీడాకారులు క్రీడాభిమానులు ఈ క్రీడలను తిలకించేందుకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## దశ:దిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రమేష్



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాకి ముఖేష్,ఎర్రుపాలెం ఫిబ్రవరి 03:** ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుంపటి జోని దశ,దిన కర్మలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎర్రుపాలెంమండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మేకలరమేష్, మరియు ఈ కార్యక్రమంలో కుంపటి వెంకయ్య మహిళలు తదితరులు పాల్గొని కుంపటి జోని కి శ్రద్ధాంజలి ఘటించారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం చేయాలి



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు ఫిబ్రవరి 03:** ఖమ్మం జిల్లా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ గతంలో ఐదుగురు జిల్లా అధ్యక్షులు ఉన్నప్పుడు కూడా ఆ జిల్లా అధ్యక్షులు పదవుల కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీడి వివిధ పార్టీలకు చేరినారు ఆ తర్వాత లక్కిరెడ్డి సుధీర్ బాబు ఇదే తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలోని పది సంవత్సరాలు జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి బడుగు బలహీన వర్గాల వారిని ఆదరించి ఇక్కడ నాయకులు ఉన్నా లేకపోయినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియోజకవర్గ ఇన్చార్జిలుగా మండల అధ్యక్షులుగా గ్రామ శాఖ వేయించి చురుకైన పాత్ర పోషించి రాజన్న జగనన్న అభిమానంతో ఏనాటికైనా రాజన్న పార్టీని ఎవరో పెట్టకపోతారా అని తాపాత్ర పడే నాయకుడు సుదీర్ బాబు కొండ రాఘవ రెడ్డి అలా చేసుకుంటూ జనంలో తిరుగుతూ మంచి బలమైన నాయకుడిగా ఎదిగి ఉన్నప్పుడు మహాతల్లి వైఎస్ షర్మిలమ్మ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ పెట్టి ప్రజా సంకల్ప పాదయాత్ర మొదలుపెట్టి ఇదే జిల్లా అధ్యక్షుడు లక్కినేని సుధీర్ బాబు అందరు కలిసి ప్రతి మండలంలోని మండల అధ్యక్షులను వారికి సురుకైన పాత్ర పోషించి పార్టీని ముందుకు నడపాలని సంకల్పంతోని ప్రజల్లోకి వెళ్లి ప్రజా సంకల్ప పాదయాత్రను విజయవంతం చేసి 40 లక్షల రూపాయలు సొంత ఖర్చులతోని పెట్టుకొని ప్రజల కదిలికతో పార్టీ కోసం పాటుపడిన వ్యక్తి ఒక లక్కినేని సుధీర్ బాబు అట్లా అని పాలేరు నియోజకవర్గం లో మట్టి పట్టుకుని ప్రమాణం చేసి కొంతమంది వ్యక్తులు ఆమె వెనక ఉండి లక్కిని సుదీర్ బాబు ని చికాకు చేయించి జిల్లా అధ్యక్ష పదవి నుంచి రాష్ట్ర కమిటీ లోకి పంపిస్తామని చెప్పి అలాగైతే నేను ఉండను నాకు ఆ రాష్ట్ర కమిటీ పదవులు వద్దు.నేను రాజన్న కోసమే ఏ పార్టీకి పోకుండా అలాగనే ఉంటా కానీ నేను రాష్ట్ర కమిటీ ఫోన్ అని చెప్పి రాజీనామా చేయించిన వ్యక్తులు కొంతమంది ఆమె వెంట ఉండి పార్టీని అధోగతి పాలు చేసి షర్మిలమ్మ కనీసం 40 లక్షల ఖర్చు పెట్టి ఉన్న లక్కీ సుధీర్ బాబు ని మరి మన పార్టీని కాంగ్రెస్ లోకి విలీనం చేస్తున్నామని చెప్పను కూడా చెప్పలేదు అయినా నాకు అవసరం లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే ఉంటాం కానీ మేము తన వెంట రాముని నికాల్చిగా పార్టీ కోసమే రాజన్న కోసం జగనన్న ఆశయాల కోసం ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు కైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టరా అని ఆలోచనతో ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గ ప్రజలకు ఫోన్లు ద్వారా మనము ఏ పార్టీకి వెళ్ళవద్దు. జగనన్న రానున్న రోజులలో మన తెలంగాణ రాష్ట్రంలో పార్టీ పెడతారని మనందరం కలిసి ఒక కుటుంబ సభ్యులుగా ఉందామని ప్రతి ఒక్కరికి ఫోన్ ద్వారా పార్టీని అలా అటు పెట్టి ఉంచాడు ఇప్పటికైనా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లాలోని ఎంపీ అభ్యర్థులుగా మేము ఉంటామని సైతం తోని ప్రతి ఒక్కరూ ముందుకు వస్తున్నారు అందుకని అక్కినేని సుధీర్ బాబు కొండ రాఘవరెడ్డి సేలం చెన్నారెడ్డి మరి కొంతమంది నాయకులు ఖమ్మం జిల్లా ఆఫీసులో కూర్చొని పెద్ద సమావేశం ఏర్పాటు చేద్దామని ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని మహా నాయకుడు లక్కినేని సుధీర్ బాబు ఎలా చెప్పుకుంటూ పోతే షర్మిలమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని నిండా ముంచి కాంగ్రెస్ పార్టీలో చేరి ఆంధ్రాలో పీసీసీ పంగాలు పట్టింది ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తి ఆమెను నమ్మవద్దు రాజన్న వారసుడు జగన్మోహన్ రెడ్డి మనకు ఉన్నాడు అనే ధైర్యంతోని ముందుకు నడుద్దామని బోనకల్ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఇరుగు జానేసు కు లక్కిన సుధీర్ బాబు మనకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉందని ఏ పార్టీకి వెళ్ళవద్దు అని ప్రతి నాయకులను చేతులు జోడించి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాడు.

# షబ్బీర్ అలీకి ఘన సన్మానం



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీను జగత్ పల్లి):** ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల ప్రభుత్వ సలహాదారుగా ఎంపికైన షబ్బీర్ అలీ శనివారం సచివాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు ఎమ్మెల్యే మెగా రెడ్డి హాజరై షబ్బీర్ అలీ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి


- నూతన అండర్ డ్రైనేజ్ పైపులైన్ మరమ్మతు భూమి పూజ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్ :** కాప్రా డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ మరియు సాయి ప్రియ కాలనీలో భూగర్భ డ్రైనెజి పైపులైన్ల మరమ్మత్తు కోసం స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తో కలిసి భూమి పూజ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి నుంచి నిధులు మంజూరు చేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజి లైన్లు కమ్యూనిటీ హాల్ పార్కులు స్మశాన వాటిక ఆటస్థలం నీటి వసతి సంబంధిత పెండింగ్ ఉన్న అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్ ను ఆదేశించారు అదేవిధంగా శ్రీరామ్ నగర్ కాలనీ మరియు సాయిప్రియ కాలనీ సభ్యులు ఎన్నో రోజుల నుండి పెండింగ్ లో ఉన్న పనులపై దృష్టి సాధించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఈ సందర్భంగా కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోహిత్ మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మంచులక్ష్మి నట విశ్వరూపం

సంజీవ్ మేగోటి దర్శకత్వంలో వస్తున్న చిత్రం 'ఆదిపర్వం', ఇందులో మంచు లక్ష్మి ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా ఐదు భాషల్లో నిర్మాణం జరుపుకుంటోంది. ఇది ఒక పీరియడ్ డ్రామా, కథా నేపథ్యం **1974** నుంచి **1992** మధ్య జరిగే కథ. ఈ సినిమాకి గ్రాఫిక్స్ వర్క్ చాలా అవసరమని అవి హైలైట్ గా నిలుస్తుందని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. 'అమ్మోరు', 'అరుంధతి' చిత్రాల మాదిరిగా హై టెన్షన్ యాక్షన్ ఫిలింగా దక్షిణ భారతదేశంలోని అన్ని భాషలతోపాటు హిందీలో కూడా సిద్ధం అవుతోందని తెలిపారు. ఈ సినిమాలో నాగలాపురం నాగమ్మగా మంచులక్ష్మి నటవిశ్వరూపం చూడవచ్చని దర్శకుడు సంజీవ్ మేగోటి తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాస్ రావు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో మంచు లక్ష్మి పాత్ర చాలా గొప్పగా ఉంటుందని అతను చెప్పారు. ఆమెతో పాటు ఆదిత్య ఓం, ఎస్తర్ నొరోన్హా, శ్రీజిత ఘోష్, ఇంకా చాలా మంచి నటీనటులు తమ తమ పాత్రల్లో విజృంభించారని, ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న గ్రాఫిక్స్ వర్క్ చివరిదశకు చేరుకుందని అతను చెప్పారు. నాగమ్మగా చేస్తున్న మంచులక్ష్మి ఎంతో రిస్క్ చేసి రెండు అద్భుతమైన పోరాట సన్నివేశాలు చేశారని, ఆ రెండు ఫైట్స్ చిత్రానికి హైలెట్ అని, క్షేత్ర పాలకుడిగా ప్రత్యేక పాత్ర చేస్తున్న శివకంఠంనేని కూడా అద్భుతంగా చేశారు అని శ్రీనివాస రావు తెలిపారు.





# బతికే ఉన్నానంటూ పూనమ్ వీడియో విడుదల

తాను బతికే ఉన్నానంటూ బాలీవుడ్ నటి పూనమ్ పాండే ఇన్‌స్టాలో వీడియో షేర్ చేశారు. సర్వైకల్ క్యాన్సర్ నానాటికీ ప్రమాదకరంగా మారుతుందని.. దానిపై అవగాహన కల్పించేందుకే చనిపోయినట్లు పోస్ట్ పెట్టించానని వెల్లడించారు. 'మీ అందరితో ఒక ముఖ్యమైన విషయం పంచుకోవాలనుకుంటున్నా. నేను ఎక్కడికి వెళ్లలేదు. బతికే ఉన్నా. గర్భాశయ క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోలేదు. కానీ, అది వేలాది మంది మహిళల ప్రాణాలు బలిగొంది. ఇతర క్యాన్సర్ల మాదిరిగా కాదు. దీనిని నివారించడం సాధ్యమే. హెచ్‌పీవీ వ్యాక్సిన్ లేదా ముందస్తుగా గుర్తించడం అవసరం. ఈ వ్యాధితో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండే మార్గాలు ఉన్నాయి. అందరికీ అవగాహన కల్పిద్దాం' అని ఆమె రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన పలువురు నెటిజన్లు మండిపడ్డారు. ఇలాంటి ప్రచారం సరికాదంటూ విమర్శిస్తున్నారు. **2011** వన్డే ప్రపంచకప్ టోర్నీ సందర్భంగా చేసిన ఓ ప్రకటనతో పూనమ్ చాలా పాపులర్ అయ్యారు. ఆమె వైవాహిక జీవితం కూడా వివాదాస్పద మైంది. భర్త శారీరకంగా చిత్రహింసలకు గురిచేస్తున్నాడంటూ అప్పట్లో పోలీసులను ఆశ్రయించారు. ఆ తర్వాత వీరిద్దరూ విడాకులు తీసుకున్నారు. మోడల్‌గా కెరీర్ ఆరంభించిన పూనమ్ **2013**లో 'నషా'తో బాలీవుడ్‌లో తెరంగ్రేటం చేశారు. పలు హిందీ సినిమాల్లో నటించిన ఆమె.. ప్రముఖ నటి కంగనా రనౌత్ హోస్ట్‌గా వ్యవహరించిన లాకప్ తొలి సీజన్‌లో పాల్గొన్నారు. పూనమ్ మరణం గురించి శుక్రవారం ఉదయం ఆమె ఇన్‌స్టా ఖాతాలో వ్యక్తిగత సిబ్బంది పోస్ట్ చేయడంతో ఈ వార్త ఇండస్ట్రీని షాక్‌కు గురి చేసింది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె వీడియో రిలీజ్ చేసింది. అయితే పూనమ్ ఎంచుకున్న తీరును నెటిజన్లు తప్పు పడుతున్నారు. దీనికి ఇంత డ్రామాలు అవసరమా అని ఏకి పారేస్తున్నారు.



## నటి కృతిసనన్ వెల్లడి

# డీప్ ఫేక్ టెక్నాలజీ ఆందోళన కలిగించే విషయం

ఏఐ టెక్నాలజీ, డీప్ ఫేక్ వీడియోల గురించి హీరోయిన్ కృతీసనన్ స్పందించారు. తాజాగా ఆమె నటించిన 'తేరీ బాతో మై ఐసా ఉల్జా జియా' చిత్రం ప్రమోషన్ లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో డీప్‌ఫేక్ గురించి మాట్లాడారు. ఇది ఎంతో ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. కొన్ని నెలల నుంచి సినీ సెలబ్రిటీలకు సంబంధించిన మార్ఫింగ్ వీడియోలు సంచలనం సృష్టిస్తున్నాయి. అలాగే ఏఐ టెక్నాలజీ సాయంతో క్రియేట్ చేసిన యాంకర్‌ను కూడా చూశాం. డీప్‌ఫేక్‌ల విషయంలో టెక్నాలజీని నిందించడం తప్పు. దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఏఐని సృష్టించింది కూడా మనుషులే అనే విషయం గుర్తుంచుకోవాలి. టెక్నాలజీ అభివృద్ధి చూస్తుంటే.. భవిష్యత్తులో ఏఐ మన భాగస్వామి అయ్యే అవకాశాలు కూడా లేకపోలేదు' అని కృతి సనన్ అన్నారు. అమిత్ జోషి, ఆరాధన సాహ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం గురించి కృతిసనన చెబుతూ 'తొలిసారి ఈ కథ విన్నప్పుడు ఇది కూడా ఒక అందమైన ప్రేమకథా చిత్రం. ఎలా ఉంటుందో. ప్రేక్షకులను ఆకట్టుకుంటుందా లేదా? అనే ఆలోచనే ఉండేది. హీరో హీరోయిన్ల మధ్య కెమిసీ?ట్ర కూడా బాగుందనే అనుకున్నా. కానీ ఎప్పుడైతే నా పాత్ర ఒక రోబో అని తెలిసిందో అప్పుడు ఆశ్చర్యపోయాను. సిఫ్రా అనే రోబో పాత్రలో నేను చేసిన అల్లరి ఒక రేంజ్‌లో ఉంటుంది' అని అన్నారు. ఇదే విషయంపై మరోనటి భూమి ఫెడ్నేకర్ కూడా మాట్లాడుతూ 'ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. మన ఫొటోలు అలా చూసుకున్నప్పుడు ఎంత బాధగా ఉంటుందో నేను ఊహించుకోలేను. ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ఉండాలంటే ప్రత్యేక చట్టాలు అమలు కావాలి' అని అన్నారు.

# నా సినిమా చూడండి

## ఏడుస్తూ వేడుకున్న సోహెల్



బిగ్ బాస్ ఇంట్లోకి వచ్చి బాగా పాపులర్ అయిన సోహెల్ సినిమా 'బూట్ కట్ బాలరాజు' విడుదలైంది, ఈ సినిమాతో అతను నిర్మాతగా కూడా మారాడు. శ్రీనివాస్ కోనేటి ఈ సినిమాకి దర్శకుడు, ఇందులో మేఘలేఖ కథానాయకురాలు, ఇంకో బిగ్ బాస్ ఫేమ్ సిరి హనుమంత్ కూడా ఇంకో కథానాయికగా కనపడుతుంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో ఒక ముఖ్య పాత్రలో కనపడగా, ఇంద్రజ ఇంకో ముఖ్యపాత్రలో కనపడింది. ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. అయితే ఈ సినిమాకి అటు విమర్శకుల నుండి గానీ, ఇటు ప్రేక్షకుల నుండి గానీ అంత స్పందన లభించలేదు. ఒక మల్టిప్లెక్స్ లో ఈ సినిమా చూడటానికి సోహెల్ వచ్చాడు. సినిమా అయ్యాక బయటకి వచ్చి కళ్ళనీరు పెట్టుకొని తన సినిమా చూడమని అందరికీ విజ్ఞప్తి చేసాడు. 'బిగ్ బాస్ లో వున్నప్పుడు వేలకొద్దీ కామెంట్స్ సోహెల్, సోహెల్ అంటూ పెట్టారు కదన్నా. ఇప్పుడేమైంది అన్నా, అందరూ వెళ్లండన్నా నా సినిమాకి, చూడండి అన్నా నా సినిమాని,' అని వేడుకుంటూ కళ్లనీళ్లు పర్యంతం అయ్యాడు. పక్కనే వున్న అవినాష్ సోహెల్ ని ఊరడిస్తూ కనిపించాడు. ఒక మంచి సినిమా తాను తీసాను అని, కుటుంబ సభ్యులు అందరితో చూసే విధంగా తన 'బూట్ కట్ బాలరాజు' సినిమా ఉంటుందని, అందుకే అందరూ వెళ్లి చూడాలి అని వేడుకున్నాడు. 'ముద్దు పెట్టే సీన్స్ చేసి చూపించాలా,' అని వాపోయాడు. తాను అలంటి సినిమా చెయ్యలేదని, చెల్లితోటి, అక్కతోటి, తమ్ముడు, చిన్నపిల్లలతో చూసే సినిమా చేశాను అని, అలాగే ఈ సినిమాకి ఉన్నదాంట్లో ఎంత చెయ్యాలో అంత చేసాను అని చెప్పుకొచ్చాడు. కంటెంట్ వున్న సినిమాని ఎలాగు ఎంకరేజ్ చేస్తారు, అలాగే తన సినిమాని కూడా చూడాలని చెప్పుకొచ్చాడు. ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల్లో అందరూ థియేటర్ కి వెళ్లి తన సినిమా చూడాలని ఏడుస్తూ విజ్ఞప్తి చేసాడు. పక్కన వున్న అవినాష్ శనివారం, ఆదివారం వీకెండ్ వస్తోంది, అందరూ చూస్తారు నీ సినిమాని అని సోహెల్ ని సముదాయించాడు.